క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ


ప్రమోద్ కుమార్

శాయంపేట : శాయంపేట ఎస్సైగా ప్రమోద్ కుమార్ గురువారం విధుల్లో చేరారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్సై దేవేందర్ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో మామునూరు ఎస్సైగా పని చేస్తున్న ప్రమోద్ కుమార్ బదిలీపై వచ్చారు. ఎస్సై ప్రమోద్ కుమార్‌కు పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

రోడ్డు పనులు షురూ



సాక్షి ఎఫెక్ట్..

శాయంపేట : మండలంలోని కాట్రపల్లి–ప్రగతి సింగారం గ్రామాల మధ్య రోడ్డుపై కంకర తేలడంతో గత నెల 27వ తేదీన బీటీ రోడ్డుకు మరమ్మతు ఎప్పుడో అనే కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు బీటీ రోడ్డును పరిశీలించి సంబంధిత కాంట్రాక్టర్‌తో గురువారం నుంచి రోడ్డు పనులు మళ్లీ ప్రారంభించారు. అతి త్వరలోనే పనులు పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఎట్టకేలకు రోడ్డు పనులు చేపడుతుండడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

మండల కమిటీ ఎన్నిక


జనార్దన్, అధ్యక్షుడు

కమలాపూర్ : దివ్యాంగుల చైతన్య సమాఖ్య వేదిక కమలాపూర్ మండల కమిటీని గురువారం ఎన్నుకున్నట్లు వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బోయిని సంపత్, గౌరవ అధ్యక్షుడు కెంసారపు సారయ్య తెలిపారు. మండల అధ్యక్షుడిగా శనిగరపు జనార్దన్, ఉపాధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బుర్ర రాజయ్య, సహాయ కార్యదర్శులుగా తాడెం రాజు, సుకినె కోటేశ్వర్, బండి స్వరూప, బోయిని రాజు, డైరెక్టర్లుగా కుమ్మరి లక్ష్మి, చెక్క పోచక్క, పోలు రాణి, ఉప్పుల సమ్మక్క, పోడేటి రజిత, బైరి శిరీష, గుండెకారి రాజేశ్వర్‌రావు, పెండ్యాల రాజిరెడ్డి ఎన్నికయ్యారు. సలహాదారులుగా వెంగళ బాబురావు, నాగపురి జగదీశ్వర్, చిరుత మనోహర్, ఇనుగాల మొగిలి, రంజిత్‌కుమార్‌ను ఎన్నుకున్నారు.

పరామర్శ



ఆత్మకూరు : మండల కేంద్రానికి చెందిన బయ్య వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులను గురువారం పీఆర్‌టీయూ(టీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి పరామర్శించి, ఓదార్చారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు మండల తిరుపతిరెడ్డి, ఈదునూరి రవీందర్ రెడ్డి, దామెర, నల్లబెల్లి మండలాల అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీహరి, నాయకులు రాఘవరెడ్డి, మాలకొండల్‌రెడ్డి, భానుప్రసాద్ పాల్గొన్నారు.

స్వయంకృషితో ఎదగాలి



కమలాపూర్ : విద్యార్థులు స్వయంకృషితో ఉన్నత శిఖరాలకు చేరాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జె.లక్ష్మయ్య అన్నారు. గురువారం మండలంలోని ఉప్పల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఫెయిర్‌వెల్ డే నిర్వహించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ప్రధానోపాధ్యాయులు వి.వాణి, ఉపాధ్యాయులు ఉమాదేవి, నయీంపాషా, ఆగమ్మ, షర్మిల, మోహన్‌రావు, శ్రీధరాచారి, శ్రీరామచంద్రమూర్తి, బింధుమాధవి, ఉమారాణి, పాపయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగారంలో చోరీ

పరకాల : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కంకణాల శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో గురువారం దొంగతనం జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాలోని వస్తువులను పడేసి తులంన్నర బంగారం, రూ.10 వేల నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులు మాత్రం దొంగతనంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

సర్వసభ్య సమావేశం వాయిదా

నడికూడ : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించనున్న సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉండడంతో వాయిదా వేసినట్లు ఎంపీడీఓ చిర్ర బోయిన శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు.

అంకితభావంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- నియోజకవర్గ సమస్యలపై అధికారులతో సమీక్ష


పరకాల: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అధికారులు అంకితభావంతో పనిచేయాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన పరకాల నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, గ్రామ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటికే రూ.20.14కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. తాను బలంగా నమ్మేది అధికారులను మాత్రమే అన్నారు. అధికారులు, పాలకులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వానికి మంచిపేరు లభిస్తుందన్నారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామాలలో ఉండి ప్రజల ఇబ్బందులు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల స్పెషల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

నడికూడ : మండలంలోని కంఠాత్మకూర్ వాగుపై రూ.10 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న ఫోర్ లైన్ హైలెవల్ బ్రిడ్జి పనులకు గురువారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పరకాల నుంచి ఎర్రగట్టుగుట్ట రోడ్డు వరకు ఫోర్ లైన్ రోడ్డు అభివృద్ధి పనులు సాగుతున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కంఠాత్మకూర్ గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేర్చడం జరిగిందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.7 కోట్లతో డబుల్ లైన్ బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభం చేయలేదని ఎద్దేవా చేశారు. బ్రిడ్జి నిర్మాణానికి స్థానికులు సహకరించాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. జెడ్పీటీసీ కోడెపాక సుమలత, ఎంపీటీసీ లావణ్య, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్, నాయకులు, ఆర్‌అండ్‌బీ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు


ఇందిర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

వేలేరు : మండలంలోని పీచర గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సోన్నాయిల రాజుతో పాటు అతని అనుచరులు ఆపార్టీకి రాజీనామా చేసి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన అనంతరం రాజు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. బీఆర్‌ఎస్‌లో నేడు ఉద్యమద్రోహులే ఉన్నత పదవుల్లో ఉన్నారని విమర్శించారు. బీఆర్‌ఎస్ అవలంభిస్తున్న విధానాలు నచ్చకనే ఆపార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, మండల ఇన్‌చార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మంతపురి రాజు, సీనియర్ నాయకులు శ్రీనివాస్, తిరుపతి, వెంకటేశ్, రమేష్ తదితరులు ఉన్నారు.

కడియం కావ్యను కలిసిన నాయకులు


కావ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

వేలేరు : బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యతో పాటు శ్రీహరిని వేలేరు జెడ్పీటీసీ చాడ సరితవిజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెను కలిసిన వారిలో వైస్ ఎంపీపీ ఆంగోత్ సంపత్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మరిజె నర్సింగరావు, ఎంపీటీసీ బాల్లె వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు మాధవరెడ్డి, రాజిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు జానీ ఉన్నారు.

రైతులకు అందుబాటులో డీసీసీ సేవలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- జియో ట్యాగ్ చేసి భద్రతను కల్పించాలి

ఐనవోలు : రైతులకు డీసీసీ సేవలు అందుబాటులో ఉంటాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నందనం రైతు సహకార సంఘం(ఎఫ్‌ఎస్‌సీఎస్) పరిధిలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంకు బ్రాంచ్‌ను రైతులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. గురువారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు మార్నేని రవీందర్‌రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డీసీసీ బ్యాంకును ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. రైతులకు సొసైటీ పరిధిలో బ్యాంకు ద్వారా అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర బ్యాంకులకు వెళ్తే రైతులు లోన్ తీసుకోవడం ఎంతో కష్టంతో కూడుకున్న పని అన్నారు. అలాంటిది రైతు కేంద్రంగా మార్టిగేజ్, పంట, విదేశీ విద్యా, స్వల్ప, దీర్ఘకాలిక రుణాలతో పాటు బంగారంపై రుణాలు లాంటి పలురకాల రుణాలు డీసీసీ బ్యాంకు ద్వారా అందుతుండటం సంతోషదాయకం అన్నారు. రైతులు చేసే డిపాజిట్లకు ఇతర బ్యాంకులతో పోలిస్తే డీసీసీబీ ఎక్కువ వడ్డీ ఇస్తున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా అనేక సేవలు అందిస్తూ రాష్ట్రంలో 9వ స్థానంలో ఉన్న బ్యాంకును 3వ స్థానానికి తీసుకెళ్లి అద్భుత పనితీరును కనబరిచిన డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావును కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని సేవలు అందించి రాష్ట్రంలో నంబర్ వన్ స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ తాను అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. రైతుల డిపాజిట్లకు భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులకు ఉందని త్వరలో బ్యాంకును జియోట్యాగ్ చేసి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని స్థానిక ఎస్సై గైకడి అనిల్‌కుమార్‌ను ఆదేశించారు. డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు దొంగల రమేష్, జగన్‌మోహన్‌రావు, మాడుగుల రమేష్, పోలెపాక శ్రీనివాస్, ఎలుగం రవిరాజ, కొండా నరేందర్, చెట్టుపల్లి మురళీధర్‌రావు, గోపాల్‌రావు, సంపెల్లి నర్సింగరావు, హరిప్రసాద్, సీఈఓ వజీర్ సుల్తాన్, డీసీఓ నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి, ఎంపీటీసీ కల్పన, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్‌రావు, పాలకవర్గ సభ్యులు, బీఎం శ్రవణ్, సిబ్బంది పాల్గొన్నారు.

సన్మానం



కమలాపూర్ : ఇటీవల ఎన్నికైన టీయూడబ్ల్యూజే–టీజేఎఫ్ కమలాపూర్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు గందసిరి భిక్షపతి, పుల్ల మహేందర్, తాళ్లపెల్లి ప్రశాంత్, పుల్ల రాజేష్, మాటం ప్రశాంత్, పుల్ల చంటి, తరిగొప్పుల నరేష్, కుక్కల శ్రీను, ఆకునూరి నిషాంత్, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

హన్మకొండ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. 57వ డివిజన్ హనుమకొండ గాంధీనగర్‌లో రూ.7 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైందని వివరించారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఇంజనీర్ నల్ల సుధాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, కాంగ్రెస్ హనుమకొండ బ్లాక్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బంక సతీష్‌యాదవ్, గాంధీనగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చెరుకు వెంకట రాజిరెడ్డి, మండల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సరిత తదితరులు


పైపులైన్ పనులకు..

వేలేరు : మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి ఆలయం ఎదుట రూ.5 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను జెడ్పీటీసీ చాడ సరిత గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గతంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఈ నిధులు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలు వేరైనా మండల అభివృద్ధికి నిధులు తీసుకువచ్చే విధంగా అధికార పార్టీ నాయకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంధ్యాభూపతి రాజు, మాజీ సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్ పనులు ప్రారంభం

వేలేరు మండల కేంద్రంలోని పోచమ్మకాలనీలో రూ.4లక్షల నిధులతో నూతనంగా చేపడుతున్న పైపులైన్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి సంపత్, మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ గురువారం ప్రారంభించారు. పోచమ్మకుంట కాలనీలో తాగునీటి సమస్య ఉండటంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇందిర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ ప్రత్యేక నిధి నుంచి రూ.4లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, బైరి అనిల్, జుర్రు సంపత్, సలీం మాలిక్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి


ఆత్మకూరు: వేడుకలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు


శాయంపేటలో..

ఆత్మకూరు : అంగన్‌వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణరావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తల్లులు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. ఆకుకూరలు తినడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పెరుమాండ్ల దేవమ్మ, రేవూరి వాణి, ఆయాలు తనుగుల సరోజన తదితరులు పాల్గొన్నారు.

ప్రీస్కూల్ వేడుకలు

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు అమ్మ కల్పన, నాగిల్లి అరుణ, సృజన, విజయకుమారి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు మూడేళ్ల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

నేటినుంచి గాలికుంటు నివారణ టీకాలు

ధర్మసాగర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో నేడు (శుక్రవారం) నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు పశువులకు (ఆవులు, ఎద్దులు, గేదెలు, దూడలు) గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని పశు వైద్యాధికారి భూమయ్య గురువారం తెలిపారు. నేడు, రేపు నారాయణగిరి, 18, 19న ముప్పారం, 20, 21 ఉనికిచర్ల, 22, 23 దేవునూర్, 26న సోమదేవరపల్లి, 27, 28 సాయిపేట, 30న కేశవనగర్, ఏప్రిల్ 1వ తేదీన నర్సింగరావుపల్లి, 2న ఎల్కుర్తి, 3 రామన్నగూడెం, 4 రాపాకపల్లి, 6, 8, 10వ ధర్మసాగర్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో రైతులు ఆయా రోజులలో వచ్చు వైద్య సిబ్బందికి సహకరించి పశువులకు టీకాలు వేయించి వాటిని కాపాడుకోవాలని తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ


పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న బాధ్యులు


అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వేలేరు : మండలంలోని పీచర ప్రభుత్వ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం పీచర గ్రామానికి చెందిన వ్యాపారవేత్త ద్రాక్షపల్లి రాజు పెన్నులు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు తన వంతు సాయంగా పరీక్ష సామగ్రి అందజేసినట్లు తెలిపారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తగిన బహుమతి అందజేస్తానని చెప్పారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

విద్యార్థినులకు అభినందన

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్స్ పోటీలకు వేలేరు కేజీబీవీ విద్యార్థులు స్రవంతి, కీర్తన ఎంపికైనట్లు ఎస్‌ఓ కె.స్రవంతి గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 12న జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాలికల సెలక్షన్స్ ట్రయల్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. కాగా జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ సునీత, పీఈటీ కిరణ్మయి, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు.

మల్లారంలో వైద్యశిబిరం


వృద్ధులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఎల్కతుర్తి : భీమదేవరపల్లిలోని మల్లారం గ్రామంలో హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా వయోవృద్ధులకు బీపీ, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు ప్రజాప్రతినిధులు సూచించారు. సుమారు 156 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ మదన్‌మోహన్‌రావు, డాక్టర్ మొహ్మద్ తహర్ మసూద్, రెడ్‌క్రాస్ సిబ్బంది శివకుమార్, గంగాధర్, పవన్, నరసింహచారి, నాయకులు రమణారెడ్డి, లింగయ్య, రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటుతో పేదలకు మేలు


శాయంపేట: సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు


కమలాపూర్: రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పద్మశాలిలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పేద పద్మశాలిలకు మేలు జరుగుతుందని మాజీ సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. పద్మశాలిలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం ఎదుట సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని గుర్తుచేశారు. ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గత పాలకులు పద్మశాలిల పట్ల చిన్నచూపు చూశారని, కాంగ్రెస్ హయంలో న్యాయం జరిగిందన్నారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చేనేత సొసైటీ పీఐసీ చైర్మన్ మామిడి శంకర్‌లింగం, మెంబర్లు బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, దిడ్డి ప్రభాకర్, నాయకులు చిందం రవి, మోత్కూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం

కమలాపూర్ : వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి ఆర్యవైశ్యులు రుణపడి ఉంటారని ఆసంఘం పట్టణ అధ్యక్షుడు కొనిశెట్టి మునీందర్ తెలిపారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం కమలాపూర్‌లో ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మునీందర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఆర్యవైశ్యులకు గర్వకారణమన్నారు. నూతనంగా ఏర్పాటు అవుతున్న వైశ్య కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని పేద ఆర్యవైశ్యులంతా లబ్ధి పొంది ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తారన్నారు. వైశ్య కార్పొరేషన్ మంజూరు చేయించడంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ కీలక పాత్ర పోషించాడని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు భూపతి రాజు, గౌరవ అధ్యక్షుడు నూక సంపత్‌కుమార్, నాయకులు కార్తీక్, పున్నంచందర్, శివకుమార్, సాగర్‌బాబు, వీరభద్రయ్య, సాంబమూర్తి, జగదీశ్వర్, ప్రసాద్, క్రాంతినాథ్, నాగేశ్వర్‌రావు, రమేష్, రాజేందర్, రఘురాం, సతీష్, సాంబశివుడు, సంపత్, ఉపేందర్, శ్రీనివాస్, జయకృష్ణ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపులు

- ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్లపొదలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


ముళ్లపొదను తొలగిస్తున్న సుధాకర్

శాయంపేట : మండలంలోని శాయంపేట నుంచి కొత్తగట్టు సింగారం గ్రామానికి వెళ్లే రోడ్డు మలుపులు ప్రమాదకరంగా మారి రోడ్డుకు ఇరువువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనపడక తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే రైతులు వ్యవసాయానికి, హనుమకొండకు వెళ్తు వస్తుంటారు.కాగా శాయంపేట గ్రామానికి చెందిన మారెపల్లి సుధాకర్(డాన్) మలుపుల వద్ద ఏపుగా పెరిగిన ముళ్ల కంపలను తొలగించారు. దీంతో సుధాకర్‌ను పలువురు అభినందించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలని కోరుతున్నారు.